## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన విద్యార్థులు

- పీఎం శ్రీ ఎక్స్ క్లూజివ్ విజిట్ లో భాగంగా రాజ్ భవన్ సందర్శన
- కిచెన్ గార్డెన్ విధానాన్ని అభినందించిన రాష్ట్ర గవర్నర్


5




# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 26 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## భద్రాద్రి జిల్లాలో
# ఎన్నికకు సర్వం సిద్ధం...



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 2022 మంది ఓటర్లు
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు మిగతా 2లో..

## 4089 మంది ఓటర్లు... 24 పోలింగ్ కేంద్రాలు

- టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్
- ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

4







## సృజనాత్మకతే ఆవిష్కరణలకు ఆధారం

- ఎస్ బీ ఐ టీ చైర్మన్ గుండాల కృష్ణ
- యస్.బి.ఐ.టి. లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్ పో 2025

2

## ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

- మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం

4



## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**- మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహా శివరాత్రి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలన్నారు. శివుని కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాన్ని, అష్టైశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదాం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, తదితర సదుపాయాలను కల్పించాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతారు కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తులుకు ఏ ఇబ్బందీ కలగకుండా స్వామి వారిని దర్శించుకునేలా చూడాలని నామ సూచించారు.

## రజతోత్సవానికి రండి...

- **ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం**





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం టిని-టాట్స్ హైస్కూల్ కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో పాటు కలిసి పాఠశాల రజతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఖమ్మం బస్ డిపో రోడ్డులో ఈ పాఠశాల నెలకొంది. తన పాఠశాల రజతోత్సవాల సందర్భంగా వచ్చే నెల (మార్చి)ఒకటవ తేదీన నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ భాస్కర్ ఎంపీ రవిచంద్రను మంగళవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఖమ్మం పెవిలియన్ మైదానం పక్కనే ఉన్న శ్రీభక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం ఉదయం జరిగే ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు శెట్టి భాస్కర్, ఆకుల గాంధీలు తెలిపారు.

## భద్రాద్రి జిల్లాలో

# ఎన్నికకు సర్వం సిద్ధం...

(మొదటిపేజీ తరువాయి..)

అందరూ 100 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు మరియు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రిక్వగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించ రాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపరింటెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు



జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని, త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూలంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో లిపోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

- **సిఐటియు నేతలు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ పిలుపు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా.శ్రీకాంత్ వై విక్రమ్ లు అన్నారు. సిఐటియు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం 3 టౌన్ లో ఆర్ జె సి కాలేజీలో ప్రైవేట్ టీచర్స్ ని కలిసి వారిని ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ లు మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలలో అలుగుబెల్లినర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు నర్సిరెడ్డి గారికి వేయాలని వారు కోరారు. ఆరు సంవత్సరాలు నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగారు ఆయన ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలిలో వారి గళాన్ని వినిపించడంలో ముందున్నారు. విద్యారంగ సమస్యలను కూడా ఆయన వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరిగింది. కాబట్టి ఇక ముందు కూడా ఎన్నికలలో నర్సిరెడ్డిని గెలిపిస్తే



ఉపాధ్యాయులకి విద్యార్థులకి మంచి జరుగుతుందని వారి సమస్యల పట్ల నిరంతరం పోరాడతారని అందుకే వారిని గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హమాలీ యూనియన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, వజేవేపల్లి శ్రీనివాసరావు, షేక్ హిమామ్ , యర్రా రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతే ఆవిష్కరణలకు ఆధారం

- ఎస్ బీ ఐ టీ చైర్మన్ గుండాల కృష్ణ
- యస్.బి.ఐ.టి. లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్ పో 2025

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

వినూత్న ఆవిష్కరణలు సృజనాత్మకతతోనే రూపుదిద్దుకుంటాయని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్పో- 2025 విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇన్నోవెంట్రిక్ డైరెక్టర్ రాజశేఖర్ తో పాటు కృష్ణ జ్యోతి ప్రజ్వల్వన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒక మంచి ఆలోచనకు ప్రాజెక్ట్ రూపం అందించేందుకు ఉన్న దశలను వివరిస్తూ, విద్యార్థులలోని సృజనాత్మకతకు కావలసిన సహాయ సహకారాలను అందించటం లో తమ కళాశాల ముందుంటుందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకొని వారిలో స్ఫూర్తిని నింపారు. తమ కళాశాలలోని




ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ నిరంతరం విద్యార్థులతో మమేకమై వారి ఆలోచనలను పదును పెట్టి నేడు ప్రాజెక్టగా తీర్చి




దిద్దామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఇటువంటి ప్రాజెక్ట ఎక్స్పోలు విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఆ దశాబ్దంలో స్టార్ట్ పేరిట ఎన్నో కొత్త కంపెనీలు



పుట్టుకు రావటానికి ప్రాధాన కారణం ఈతరం విద్యార్థులలోని వినూత్న ఆలోచనలేఅని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. అటానమస్ హోదా రావటంతో తమ విద్యార్థుల లోని ఆలోచనలకు రూపాన్ని అందించి ఎంట్రప్రెన్యూవర్స్ గా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాజెక్ట్ ఎక్స్పో దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఎక్స్పోలో సి.ఎస్.ఈ నుండి 25. ఈ.సి.ఈ నుండి 35 మరియు ఇతర విభాగాలు కలుపుకొని మొత్తం 80 ప్రాజెక్ట్స్ ప్రదర్శించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా౹౹ యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి: సీపీఐ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రోజు రోజుకి ఎండల తీవ్రత పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లెనిన్ నగర్లో చాన అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. సలాం మాట్లాడుతూ ఇప్పుడే 3రోజులకు 2రోజులకు ఒక సారి 20 నిమిషాలు మాత్రమే నీళ్లు వస్తున్నాయని రానున్న రోజుల్లో పరిస్థితి ఏట్ల ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అందుకోసమే అధికారులు ముందు జగ్రత్త చర్యలు తీసుకోవాలని గతంలో ఖమ్మం



నగరం ఒకటే ఉండేది, ఇప్పుడు చుట్టు పక్క ప్రాంతాలు మొత్తం ఖమ్మం కార్పొరేషన్లో కలిసాయి. మనకు జనాభాకు సరిపడే అంత వాటర్ఫిల్టర్ బెల్ట్స్ సమధ్యం లేదు. రోజంతా ఫిల్టర్ అయితే రెండు రోజులకు ఒక సారి నీళ్లు వస్తున్నాయని అందుకోసమే ఖమ్మం లో స్టోరేజ్ ట్యాంక్ ని ఏర్పాటు చెయ్యాలని వాటర్ ఫిల్టర్ బెల్ట్ సమధ్యాన్ని పెంచాలని ముందు జాగ్రత్తగా జనరేటర్ ను ఏర్పాటు చెయ్యాలని స్పేర్ లో మోటార్స్ నీ పెట్టాలని ఇప్పుడే మోటార్స్ కాలిపోతున్నాయని రెండు రోజులు నీళ్ళు రావట్లేదని అందుకోసమే మోటార్స్ నీ ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, జల నరసింహారావు, చాన, రెహమాన్, కలేశ, రఫీ, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## టీఎన్జీఓస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

టీఎన్జీవోస్ డైరీని మరియు క్యాలెండరు ను జిల్లా బి. సి డెవలప్మెంట్ ఆఫీసర్ బి. జ్యోతి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , టీఎన్జీవోస్ ఈసీ మెంబర్స్ అస్లాంగారు, విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కే రుక్మా రావు, టౌన్ జాయిన్ జాయింట్ సెక్రటరీ శ్రీ వి.శంకర్, ఈసీ మెంబెర్ కే.పవన్ కుమార్, జడి లక్ష్మన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉద్యోగాలు ఫాతిమా, రమాదేవి, రమ్య, కళ్యాణ్, ప్రశాంత్, ఎస్. సి కార్పొరేషన్ ఉద్యోగాలు మంగవతి, మహబూబీ, ఉపేందర్, నరసింహారావు, రామ కృష్ణ, ఉతర కుమార్, అజీజ్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా తదితరులు ఉన్నారు.






## శిఖర ప్రతిష్ఠకు రండి...

- ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

జమాలాపురం క్షేత్రంలో వచ్చే నెల 7వతేదీన శ్రీవెంకటేశ్వర స్వామి వారి శిఖర ప్రతిష్ఠ, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ తుళ్లూరు కోటేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ రవిచంద్రను మంగళవారం ఖమ్మంలో కోటేశ్వరరావు కలిసి ఆహ్వానిస్తూ,ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో వచ్చే నెల (మార్చి) 7వతేదీ ఉదయం 8:37 గంటలకు శిఖర ప్రతిష్ఠ, ప్రారంభోత్సవం, ఆ తర్వాత 11:07గంటలకు శ్రీవారి శాంతి కళ్యాణోత్సవం, అది జరిగిన వెంటనే భక్తులకు మహా అన్నదానం ఉంటుందని, సాయంత్రం 6గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని వివరించారు. ఈ పుణ్య కార్యానికి తప్పకుండా హాజరు కావలసిందిగా కోటేశ్వరరావు కోరగా,అందుకు ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.

## ఎండుతున్న సాగర్ ఆయకట్టు పంటలను కాపాడాలి

- గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు తరలించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాలలో మొక్కజొన్న, వరి, మిరప, పెసర తదితర పంటలు ఎండుతున్నాయని, పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారని, గింజ దశకు చేరిందని, సకాలంలో నీళ్ళు అందకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ పరిధిలో వైరా నుండి దిగువకు గోదావరి జలాలను యుద్ధ ప్రాతిపదికపై సాగర్ కాల్వకు అనుసంధానించి పంటలను కాపాడాలన్నారు. గత సంవత్సరం ఆగస్టులోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించినా, ఇంత వరకు సీతారామ ప్రాజెక్టును అనుసంధానం చేయలేకపోవటం ప్రభుత్వ యంత్రాంగం యొక్క అసమర్థతకు నిదర్శనం అన్నారు. మంత్రులు, అధికారులు స్పందించి సాగునీరు అందించకుంటే రైతాంగం రోడ్ల మీదకు వస్తారని హెచ్చరించారు.

## ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు -

- తాయిలాలను తిరస్కరించాలి
- ఉపాధ్యాయ, అధ్యాపకులకు టిఎస్ యుటిఎఫ్ పిలుపు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు రూ 2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన జిల్లాలో రూ 2000 పంపిణీ చేసినట్లు సమాచారం. మరికొందరు ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్. రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వైద్యారోగ్య శాఖ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా లో పని చేయుచున్న వైద్యధికారులకు, ఫార్మాసిస్టులకు మరియు ఆరోగ్య సిబ్బందికి ఈ విన్, యూ విన్ యాప్ లు అప్ డేట్ పై, సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఈ పై ఆప్స ఎప్పటికప్పుడు ఫార్మాసిస్ట్, ఏ ఎన్ ఎం లు అప్ డేట్ చేస్తూ వ్యాధి నిరోధక టీకాలు అందించాలని వాటిలో ఏదైనా సమస్య ఉంటే ఎస్ ఎం ఓ గారిని అడిగి అనుమానలు నివృత్తి చేసుకొని కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. అలాగే అసంక్రమణ వ్యాదులు నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంక్షేమం, లెప్రసీ నివారణ కార్యక్రమం ఇచ్చిన లక్ష్యలను మార్చి నెలాకరు వరకు సాధించాలని ఆమె తెలిపారు. తదనంతరం రాష్ట్ర అధికారిని డాక్టర్ జోష్నా, ఎస్ ఎం ఓ డాక్టర్ మురారీ శిక్షణ కార్యక్రమం అందించారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ బి. సైదులు, పీఓ డాక్టర్ చందునాయక్, పీఓ(ఎన్ సీ డీ)డాక్టర్ రామారావు, పీఓ(ఎయిడ్స్, లెప్రసీ )డాక్టర్ వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

- మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి. రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది. ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి.గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది. హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది. జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి. అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు, స్థంబాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రష్టికి తీసుకేళ్ళీన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి. జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు. టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శేట్టి రజనీకాంత్, టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# 4089 మంది ఓటర్లు... 24 పోలింగ్ కేంద్రాలు

- టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్
- ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టర్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది, 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామని, బుధవారం ఇక్కడి నుండి ఎన్నికల విధుల సిబ్బంది పోలింగ్ సామాగ్రితో పాటు పోలింగ్ కేంద్రాలకు వెళతారని , ఎన్నికల తర్వాత పోలింగ్ కేంద్రాల నుంచి నేరుగా నల్గొండ లోని రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు చేరుకుంటాయని అన్నారు. 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఓటర్ ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన విద్యార్థులు

- పీఎం శ్రీ ఎక్స్ క్లూజివ్ విజిట్ లో భాగంగా రాజ్ భవన్ సందర్శన
- కిచెన్ గార్డెన్ విధానాన్ని అభినందించిన రాష్ట్ర గవర్నర్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. పీఎం శ్రీ పథకం క్రింద ఎక్స్ ప్లోజివ్ విజిట్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ల ప్రోద్బలంతో రాజ్ భవన్ ను విద్యార్థులు సందర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న కిచెన్ గార్డెన్స్ విధానం గురించి గవర్నర్ తెలుసుకున్నారు. పాఠశాలలో పండించే కూరగాయలతో మధ్యాహ్న భోజనం అందించడాన్ని గవర్నర్ అభినందించారు. మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజభవన్ పర్యటనకు గాను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏర్పాట్లను చేశారు. విద్యార్థులు గవర్నర్ కు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు గీసిన గవర్నర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.రాజ్ భవన్ ను విద్యార్థులకు పూర్తిస్థాయిలో చూపించేలా గవర్నర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాల మేరకు పిల్లలకు అధికారులు రాజ్ భవన్ ను పూర్తిగా చూపించారు. గవర్నర్ ను కలిసిన విద్యార్థులు రాజ్ భవన్ లో చాలా సంతోషంగా గడిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను విద్యార్థిని విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ అధికారి రామకృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వార బంధీ సడలించాలి..

- సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందించాలి
- ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కి తెలంగాణ రైతు సంఘం వినతి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సాగర్ ఆయకట్టు చివరి భూముల్లో పంటలను ఎండిపోకుండా కాపాడాలి అంటే వార బంధీ సడలించి పూర్తి స్థాయిలో సాగు నీరు అందించాలి అని తెలంగాణ రైతు సంఘం బృందం  ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, మాజీ నీటి సంఘం ఛైర్మన్ తోట వెంకటరెడ్డి తదితరులు  ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, ధనకుమార్ రెడ్డి లను కలిసి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ  రబీ సీజన్లో గంత కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు కావడం మొక్కజొన్న  గింజలు అవుతున్న దశలో సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది దానితో పాటు ఎండలు తీవ్రత పెరగడంతో సాగు నీరు ఒత్తిడి పెరుగుతుంది అని అన్నారు, వార బంధీ సడలించి బిబిసి, మధిర బ్రాంచి పరిధిలో అని మేజర్లు కు అవసరమైన నీరు అందించాలి అని కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా సాగు నీరు సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.